170వ అధ్యాయం

١٧٠ ـ بَابُ مَا يَقُولُ إِذَا رَكِبَ دَابَّتَهُ لِلسَّفَرِ

వాహనమెక్కి ప్రయాణానికి బయలుదేరినప్పుడు పఠించవలసిన దుఆలు

قال الله تعالى: ﴿وَجَعَلَ لَكُم مِّنَ الْفُلْكِ وَالْأَنْعَامِ مَا تَرْكَبُونَ ۝ لِتَسْتَوُوا عَلَىٰ ظُهُورِهِ ثُمَّ تَذْكُرُوا نِعْمَةَ رَبِّكُمْ إِذَا اسْتَوَيْتُمْ عَلَيْهِ وَتَقُولُوا سُبْحَانَ الَّذِي سَخَّرَ لَنَا هَٰذَا وَمَا كُنَّا لَهُ مُقْرِنِينَ ۝ وَإِنَّا إِلَىٰ رَبِّنَا لَمُنقَلِبُونَ﴾ [الزخرف: ١٢ـ١٤].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెల విచ్చాడు:

"మీ కొరకు పడవలనూ, పశువులనూ వాహనాలుగా చేసినవాడు ఆయనే కదా! మీరు వాటి వీపులపై ఎక్కడానికి; కనుక మీరు వాటి మీద కూర్చున్నప్పుడు మీ ప్రభువు ఉపకారాన్ని జ్ఞాపకం చేసుకొని ఇలా అనండి, "వీటిని మాకు వశపరచినవాడు పరిశుద్ధుడు. లేకపోతే, వాటిని వశపరచుకునే శక్తి మాకు లేదు. నిశ్చయంగా ఏదో ఒకరోజున మేము (కూడా) మా ప్రభువు వైపుకు మరలిపోవలసి ఉన్నది."

(అజ్ జుఖ్‌రుఫ్ : 12 - 14)

٩٧٢ ـ وعن ابنِ عمرَ رَضيَ الله عنهما، أَنَّ رسولَ الله ﷺ، كانَ إذا استَوَى عَلى بَعِيرِه خارِجاً إلى سَفَرٍ؛ كَبَّرَ ثَلاثاً، ثُمَّ قالَ: «سُبْحَانَ الَّذي سَخَّرَ لَنَا هٰذَا وَمَا كُنَّا لَهُ مُقْرِنِينَ، وَإِنَّا إِلى رَبِّنَا لَمُنْقَلِبُونَ. اللَّهُمَّ! إِنَّا نَسْأَلُكَ في سَفَرِنَا هٰذَا البِرَّ وَالتَّقْوَى، وَمِنَ العَمَلِ مَا تَرْضَى. اللَّهُمَّ! هَوِّنْ عَلَيْنَا سَفَرَنَا هٰذَا وَاطْوِ عَنَّا

972. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) తన ఒంటెపై కూర్చొని ప్రయాణానికి బయలుదేరినప్పుడు మూడుసార్లు "అల్లాహు అక్బర్" అని చెప్పి ఈ విధంగా ప్రార్థించేవారు -

సుబ్‌హానల్లజీ సఖ్ఖరలనా హాజా వమా కున్నా లహూ ముఖ్రినీన్ వ ఇన్నా ఇలా రబ్బినా లమున్‌ఖలిబూన్. అల్లాహుమ్మ ఇన్నా నస్‌అలుక ఫీ సఫరినా హాజల్ బిర్ర వత్తఖ్వా వమినల్ అమలి మా తర్‌జా అల్లాహుమ్మ హవ్విన్ అలైనా సఫరనా హాజా వ అత్వి అన్నా బూదహూ.

بُعْدَهُ. اللَّهُمَّ! أَنْتَ الصَّاحِبُ فِي السَّفَرِ، وَالخَلِيفَةُ فِي الأَهْلِ. اللَّهُمَّ! إِنِّي أَعُوذُ بِكَ مِنْ وَعْثَاءِ السَّفَرِ، وَكَآبَةِ المَنْظَرِ، وَسُوءِ المُنْقَلَبِ فِي المَالِ وَالأَهْلِ وَالوَلَدِ» وَإِذَا رَجَعَ قَالَهُنَّ وَزَادَ فِيهِنَّ: «آيِبُونَ تَائِبُونَ عَابِدُونَ لِرَبِّنَا حَامِدُونَ» رواه مسلم. معنى «مُقْرِنِينَ» مُطِيقِينَ. «والوَعْثَاءُ» بفتح الواو وإسكانِ العين المهملة وبالثاءِ المثلثة وبالمد، وَهِيَ: الشِّدَّة. و«الكَآبَة» بِالمَدِّ، وَهِيَ: تَغَيُّرُ النَّفْسِ مِنْ حُزْنٍ وَنحوه. «وَالمُنْقَلَبُ»: المَرْجِعُ.

అల్లాహుమ్మ అంతస్సాహిబు ఫిస్సఫరి వల్ ఖలీఫతు ఫిల్ అహ్లి. అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ వాసాయిస్సఫరి వకఆబతిల్ మంజరి వ సూయిల్ ముంఖలబి ఫిల్‌మాలి వల్ అహ్లి."

(అనువాదం : ఈ వాహనాన్ని మాకు వశ పరచినవాడు పరిశుద్ధుడు. ఆయన వశ పరచి ఉండకపోతే, దీన్ని మేము వశ పరచుకునే అంతటి వాళ్ళం కాము. ఏదో ఒకనాడు మేము మా ప్రభువు వైపుకే మరలిపోవలసినవారమే. దేవా! ఈ ప్రయాణంలో మాకు మంచిని, భక్తిని, ఇంకా నీవు ఇష్టపడే పనుల్ని చేసే సద్బుద్ధిని ప్రసాదించమని నిన్ను కోరుతున్నాం. దేవా! మా ప్రయాణాన్ని సులభతరం చెయ్యి. దీని దూరాన్ని కుదించు. స్వామీ! నీవే మాకు రక్షకుడవు, మేము వదలి వెళ్తున్న మా ఇంటివారలకు సంరక్షకుడవూ నీవే. దేవా! నేను ప్రయాణ ప్రయాసల నుంచి, చెడు దృశ్యాల నుంచి, ప్రయాణం నుండి తిరిగి వచ్చినప్పటికి నా ఇంట్లో, నా ధనంలో, నా సంతానంలో చెడు పరిణామాలు చోటు చేసుకోవటం నుంచి నీ శరణు వేడుతున్నాను).

తిరుగు ప్రయాణంలోనూ దైవప్రవక్త (సల్లం) ఈ ప్రార్థనే చేసేవారు. అయితే అందులో అదనంగా ఈ వాక్యాలు పలికేవారు:

'ఆయిబూన, తాయిబూన, ఆబిదూన లిరబ్బినా హామిదూన"

(మేము ప్రయాణం నుంచి తిరిగొస్తున్న వాళ్ళం. దైవం వైపు మరలేవాళ్ళం. ఆయన్ని ఆరాధించేవాళ్ళం. మా ప్రభువుని స్తుతించేవాళ్ళం). *(ముస్లిం)*

(సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)

ముఖ్యాంశాలు

పై హదీసులో పేర్కొనబడిన 'దుఆ' ఎంతో భావగర్భితమైనది. ప్రయాణంలో మనిషికి రెండు రకాల భయాలుంటాయి. ఒకవైపు తనకు ప్రయాణ విపత్తులు పొంచివుంటాయి. మరోవైపు తన పరోక్షంలో తన కుటుంబీకుల రక్షణ సమస్య కూడా అతన్ని దారిపొడుగునా పీడిస్తూ ఉంటుంది. పైన పేర్కొనబడిన దుఆలో ఆ రెండు సమస్యల పరిష్కారం కోసం ఎంతో సుందరమైన వాక్యాలతో దైవసన్నిధిలో రక్షణ ప్రార్థన చేయటం జరిగింది. తనకు, తన ఇంటివారికి అల్లాహ్ రక్షకుడిగా ఉంటే ఇక వారికి ఎవరు ఏం హాని తలపెట్టగలరు? అందుకని ప్రయాణానికి బయలుదేరినప్పుడు, ప్రయాణం నుంచి తిరిగొచ్చినప్పుడు - రెండు సందర్భాల్లోనూ ఈ దుఆ చేసుకోవాలి. తిరుగు ప్రయాణంలో "ఆయిబూన, తాయిబూన....." వాక్యాలు అదనంగా పలకాలి.

973. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సర్జిస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ప్రయాణానికి బయలుదేరినప్పుడు ప్రయాణంలో ఎదురయ్యే ప్రయాసల నుంచి, చెడు స్థితిలో తిరిగిరావటం నుంచి, స్థయిర్యం సడలి చాంచల్యం వైపుకు మరలించబడటం నుంచి, బాధితుని శాపానికి గురవటం నుంచి, ఆలుబిడ్డలు, సిరిసంపదల దయనీయ దృశ్యాలు చూడటం నుంచి దైవాన్ని శరణువేడేవారు. *(ముస్లిం)*

٩٧٣ ـ وعن عبد الله بن سَرْجِسَ رَضِيَ اللهُ عنهُ قالَ: كانَ رسولُ اللهِ ﷺ إذا سَافَرَ يَتَعَوَّذ مِنْ وَعْثاءِ السفَر، وَكَآبَةِ المُنْقَلَب، وَالحَوْر بَعْدَ الكَوْنِ، وَدَعْوَةِ المَظْلُومِ، وَسُوءِ المَنْظَرِ في الأَهْلِ وَالمَال. رواه مسلم.

(సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం, సుననె అబూ దావూద్‌లోని ప్రార్థనల ప్రకరణం)

ముఖ్యాంశాలు

ఈ హదీసులో 'హౌర్ - కౌన్' అనే రెండు పదాలు వాడబడ్డాయి. హౌర్ అంటే తలపాగా

మడత విప్పటం. కౌన్ అంటే తలపాగాకు మడతవేయటం అని అర్థం. ఏదయినా వస్తువుని బాగుచేసిన తర్వాత అది పాడయిపోయిందని చెప్పటానికి అరబీ భాషలో తలపాగా మడత విప్పిన తర్వాత తిరిగి మడతపడిందనే సామెత వాడతారు. ఈ సామెత అభివృద్ధి నుండి పతనం వైపుకు, స్థిరత్వం నుండి అస్థిరత్వం వైపుకు మరలించబడటం అనే అర్థాన్నిస్తుంది. పై హదీసులో సందర్భాన్నిబట్టి మేము దాన్ని, "స్థయిర్యం సడలి చాంచల్యం వైపుకు మరలించ బడటం" అని అనువదించాము. ప్రయాణావస్థలో మనిషికి అతని విశ్వాస స్థయిర్యాన్ని దెబ్బతీసే పరిస్థితులు ఎదురుకావచ్చు. అందుకే దైవప్రవక్త (సల్లం) వాటినుండి శరణువేడుకునేవారు.

974. హజ్రత్ అలీ బిన్ రబీఆ (రజి) కథనం : ఒకసారి నేను హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ (రజి) దగ్గరికి వెళ్ళాను. స్వారీ చేయటంకోసం ఆయనకు ఒక జంతువాహనం సమర్పించబడింది. ఆయన 'బిస్మిల్లాహ్' అంటూ వాహనం రికాబుపై కాలుపెట్టారు. తర్వాత వాహనం వీపు మీద ఎక్కి కూర్చు న్నప్పుడు ఈ విధంగా ప్రార్థించారు:

అల్‌హమ్దులిల్లాహిల్లజీ సఖ్ఖరలనా హాజా వమాకున్నా లహూ ముఖ్రినీన్ వ ఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖలిబూన్.

- ఆ తర్వాత ఆయన మూడుసార్లు 'అల్‌హమ్దులిల్లాహ్', ఇంకో మూడుసార్లు 'అల్లాహు అక్బర్' పఠించారు. తర్వాత ఈ విధంగా ప్రార్థించారు:

"సుబ్‌హానక ఇన్నీ జలమ్‌తు నఫ్సీ ఫగ్‌ఫిర్‌లీ, ఇన్నహూ లా యగ్‌ఫిరు జ్జునూబ ఇల్లా అంత."

(ఓ అల్లాహ్! నీవు పవిత్రుడవు. వాస్తవా నికి నేనే నా ఆత్మకు అన్యాయం చేసుకు న్నాను. కనుక నన్ను క్షమించు. నిజానికి నీవు తప్ప పాపాలను క్షమించే వాడెవడూ

٩٧٤ ـ وعن عَلِيِّ بن رَبِيعَةَ قال: شَهِدْتُ عليَّ بن أَبِي طالب رَضِيَ اللهُ عنهُ أُتِيَ بِدَابَّةٍ لِيَرْكَبَها، فَلَمَّا وَضَعَ رِجْلَهُ في الرِّكَابِ قال: بِسْمِ اللهِ، فَلَمَّا اسْتَوَى على ظَهْرِهَا قال: الحَمْدُ للهِ الَّذِي سَخَّرَ لَنَا هٰذَا، وَمَا كُنَّا لَهُ مُقْرِنِينَ، وَإِنَّا إلى رَبِّنَا لَمُنْقَلِبُونَ، ثُمَّ قالَ: الحَمْدُ للهِ، ثَلاثَ مَرَّاتٍ، ثُمَّ قال: اللهُ أَكْبَرُ، ثَلاثَ مَرَّاتٍ، ثُمَّ قالَ: سُبْحَانَكَ إِنِّي ظَلَمْتُ نَفْسِي فَاغْفِرْ لِي إِنَّهُ لا يَغْفِرُ الذُّنُوبَ إِلَّا أَنْتَ، ثُمَّ ضَحِكَ، فَقِيلَ: يَا أَمِيرَ المُؤْمِنِينَ! مِنْ أَيِّ شَيْءٍ ضَحِكْتَ؟ قال: رَأَيْتُ النبيَّ ﷺ فَعَلَ كَمَا فَعَلْتُ، ثُمَّ ضَحِكَ، فقلتُ:

يا رسولَ اللهِ مِنْ أَيِّ شَيْءٍ ضَحِكْتَ؟ قالَ: «إنَّ رَبَّكَ سُبْحَانَهُ يَعْجَبُ مِنْ عَبْدِهِ إذَا قَالَ: اغْفِرْ لِي ذُنُوبِي، يَعْلَمُ أنَّهُ لا يَغْفِرُ الذُّنُوبَ غَيْرِي». رواه أبو داود، والترمذي وقال: حديثٌ حسنٌ، وفي بعض النُّسَخ: حسنٌ صحيحٌ. وهذا لفظ أَبي داود.

అందుకాయన "ఇప్పుడు నేను చేసినట్లుగా దైవప్రవక్త (సల్లం) చేస్తుండటం నేను చూశాను" అని అన్నారు. ఆ తర్వాత కాసేపటికి ఆయన మళ్ళీ నవ్వారు. "విశ్వాసుల నాయకా! తమరు ఇప్పుడు ఎందుకు నవ్వినట్టు?" అని ఎవరో అడగ్గా, అప్పుడాయన ఇలా చెప్పారు: దేవుని దాసుడు దైవాన్ని ప్రార్థిస్తూ, "దేవా! నా పాపాలను క్షమించు" అని అన్నప్పుడు మీ ప్రభువు చాలా సంతోషిస్తాడు. నేను తప్ప క్షమించేవాడెవడూ లేడని ఈ నా దాసుడు తెలుసుకున్నాడు అని అంటాడు.

(సువనె అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం, సువనె తిర్మిజీలోని ప్రార్థనల అధ్యాయాలు)